సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
30 గురువారం, మే 2024 పేజీలు: 08

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే బహిష్కరణ వేటు తప్పదు

### ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హెచ్చరిక




కడప క్రైం మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలలో నేరాలకు పాల్పడ్డ 40 మందిపై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఉక్కు పాదం మోపారు 40 మందిపై రౌడీ షీట్లు ఓపెన్ చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఎన్నికల నేరాలకు పాల్పడ్డ వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిని గృహ నిర్బం ధం చేయడంతో పాటు కొందరిని జిల్లా బహిష్కరణ చేసేందుకు ప్రణాళిక రూపొం దించినట్లు జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. కౌంటింగ్ సందర్భంగా కానీ, కౌంటింగ్ అనంతరం కానీ ఎవరైనా నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా సంబంధిత కఠినమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు తెరుస్తామని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హెచ్చరించారు.

# కరువు రైతుకు సాగునీటి ప్రాజెక్టులే శరణ్యం

### రాజోలి రిజర్వాయర్ నిర్మాణం జరగాలి

### కడప జిల్లాలో సాగునీరు తాగునీటికి ప్రయోజనం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలోని రైతులు అభివృద్ధి చెందాలంటే రాజోలి రిజర్వాయర్ నిర్మాణంతోనే ఆధారపడి ఉంది.వర్షాలు లేక కరువు నెలకొన్నప్పుడు సాగునీరేరైతులకు ఆసరాగా ఉంటుంది. అలాంటి తరుణంలో ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే విధంగా రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలి కెసి కాలువ ఆయకట్టు పరిధిలో రెండు పంటలు సాగు చేసుకోవాలంటే రాజోలి రిజర్వాయర్ నిర్మాణం జరగాలి ఈ డ్యామ్ నిర్మాణంతో రాబోయే రోజుల్లో కడప జిల్లాలో సాగునీరు తాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయి జలాశయం నిర్మాణం జరగాలంటే ఈ ప్రాజెక్టులో భూముల కోల్పోతున్న రైతులు ముంపుకు గురవుతున్న గ్రామాల నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేస్తానే పనులు ముందుకు సాగుతాయి. ఇప్పటికే పరిహారం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు దానికి తోడు రిజర్వాయర్ నిర్మాణంలో డిజైన్ మార్పు చేసి అనుకున్న టీఎంసీల కన్నా రిజర్వాయర్ నిర్మాణం సామర్థ్యం 4లో

# పటిష్టంగా కౌంటింగ్ ఏర్పాట్లు

### కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధం

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జూన్ 4న జరిగే కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్‌కు వివరించారు. బుధవారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్ నుంచి రాష్ట్రంలో జూన్ 4న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ సమీక్ష నిర్వహించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకతో త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని ఇంకను తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పి బి. కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు సెగ్మెంట్లతో ఒక పార్లమెంట్ స్థానం ఉందన్నారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు రాయచోటి జిల్లా కేంద్రం



నందు ఒకే లొకేషన్ లో పటిష్టమైన భద్రతతో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని, పార్లమెంట్ పరిధిలోకి వచ్చే పుంగనూరు అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ చిత్తూరు జిల్లాలోనే జరుగుతుందని వివరించారు. కౌంటింగ్ కేంద్రంలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు 12 కౌంటింగ్ కేంద్రాలు, పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కు విడిగా ఒక కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో కమ్యూనికేషన్ రూము మీడియా ఫెసిలిటీషన్, బారికేడింగ్, ఇంటర్నెట్ సౌకర్యం తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కు అన్ని విధాల సాఫీగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మధ్యాహ్నం రెండు గంటల లోపు, ఈవీఎం కౌంటింగ్ ను సాయంత్రం నాలుగు గంటల లోపు, 8లో

# కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

### కౌంటింగ్ సన్నద్ధతపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ సన్నద్ధతపై అన్ని నియోజకవర్గాల ఆర్వోలు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలు. తదితర అంశాలపై డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. వచ్చే నెల 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కడప నగర పరిధిలోని మౌలానా ఆజాద్



నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లపై అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి పూర్తిగా తెలియజేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అన్నిరకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యాక ఈవీఎంల సీలింగ్ కోసం ఏర్పాట్లు చేపట్టామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ ప్రక్రియను 4 గంటలలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కూడా రెండు విడతలుగా ఇస్తున్నామన్నారు. కౌంటింగ్ విజయవంతంగా 4లో

## శ్రీ గండి వీరాంజనేయ స్వామి మహోత్సవాలకు ఘనంగా అంకురార్పణ



చక్రాయపేట మేజర్‌న్యూస్: శ్రీ గండి వీరాంజనేయ స్వామివారి దేవస్థానం,గండి క్షేత్రంలో బుధవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలకు సంబంధించిన అంకురార్పణ ఘనంగా జరిగింది ఇది ప్రధాన అర్చకులు కేసరి స్వామి పర్యవేక్షణలో యాగ్నికులు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం అనుజ్ఞ, విశ్వక్షేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధన ధారణ, రుత్విక్ వరుణం, మృత్యంగ్రహణం, వాస్తు హెూమం, గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కావలి క్రిష్ణ తేజ, వేదపారాయణదార్ రామమోహన్ శర్మ తదితరులు పాల్గొన్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

# అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ దేశవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ నిబం ధనలు ఒకరకంగా, ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్షన్ నిబంధనలు మరో రకంగా ఉన్నాయని ప్రభుత్వ సలహాదా రులు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ విషయంలో గతంలో జరిగిన ఎన్నికలలో ఎలక్షన్ కమిషనర్ దేశవ్యాప్తంగా పోస్టర్ బ్యాలెట్‌పై గెజిటెడ్ సంతకం, సీలు లేకపోతే చేత్తో వ్రాయాలని చెప్పడం జరిగిం దని, కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్ల ఎలక్షన్ అధికారికి ఈనెల 25వ తారీఖున పోస్టర్ బ్యాలెట్ లో గెజిటెడ్ ఆఫీసర్ సంతకం ఉంటే చాలు సీలు కానీ, హోదా రాయకపోయినా పర్వాలేదు ఆ ఓటును చెల్లె విధంగా ఆయన జీవో ఇవ్వడం చూస్తుంటే తెలుగు దేశం పార్టీ వాళ్లు చెప్పిన విధంగానే నడుస్తుందన్న అనుమానం ప్రజల్లో కలుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 13వ తారీఖున జరిగిన ఎలక్షన్లలో 13వోట్ల ఈవీఎంలు పగలగొడితే, ఎక్కడ గాని ఎవరి పైన కానీ కేసులు పెట్టలేదు. కానీ నారా లోకేష్ 20వ తేదీన పెట్టిన ఒక నిమిషం వీడియో మాచర్ల ఎమ్మెల్యే రామ కృష్ణారెడ్డి ఈవీఎం పగలగొట్టినట్లు పెడితే అప్పుడు పోలీసులు ఆయనపై అనేక సెక్షన్లతో కేసులు పెట్టడం దారుణమన్నారు. గోప్యంగా ఉండవలసిన సిసి పోటేజ్ ఎలా బయటికి వచ్చింది, అంతకు ముందు అధికారులు ఏం చేస్తు న్నారు అనేది పలు అనుమానాలకు దారి తీస్తున్నయన్నారు. కొంతమంది పోలీ సు అధికారులు టిడిపికి అనుకూలంగా, అత్యుత్సాహంగా పని చేస్తున్నారని ఆ విధంగా పనిచేయడం సరి కాదన్నారు. జూన్ నాలుగో తేదీ కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ అల్లరి మూకలు అల్లర్లకు పాల్పడే విధంగా ఉందని ఇంటలి జెన్సీ అధికారులు చెప్పడం జరిగిందన్నారు. పోలింగ్ అధికారులు సక్రమంగా, న్యాయబద్ధంగా పనిచేయాలని కోరారు.

# 31న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### ముత్యాల పెంచలయ్య

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఈనెల 31న శ్రీ సాయి డిగ్రీ కళాశాల లో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసెంచర్ ఇన్ఫో ర్మషన్ టెక్నాలజీ, విభాగాల్లో పలు బహుళ జాతీయ కంపెనీలు ఉద్యోగ మేళా లో అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా నిరుద్యోగులు ఈ అవకాశాన్నిఈ సద్వినియోగం చేసుకోవాలని పెంచ లయ్య తెలియజేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండ లాల నిరుద్యోగులు విద్యావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# విద్యార్థులకు జిరాఫీచెస్ పోటీలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దు టూరు బాల బాలికల గ్రంథా లయం ఆధ్వర్యంలో వసం తపేట మున్సిపల్ హైస్కూల్ నందు బుధవారం నిర్వహిం చిన సమ్మర్ క్యాంపులో 35 మంది విద్యార్థులు హాజ రయ్యారు రాయలసీమ జూనియర్ కాలేజీ లైబ్రేరి యన్ యన్. గంగాధరరెడ్డి పర్య వేక్షణలో విద్యార్థులకు జిరాఫీ చెస్ పోటీలు నిర్వ హం చారు. జరాఫీ చెస్ కోచ్ దస్తగిరిరాజా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిం చారు. కార్యక్రమానికి వైమా నిక దళ రిటైర్డ్ ఎ.ఇ.వెంకట కొండయ్య, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్ ఖాన్, సారమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి

### డిఎం అండ్ హెచ్ ఓ నాగరాజు





కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: ఆడపిల్లల సంఖ్య తగ్గకుండా పెం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో పిసి అండ్ పి ఎన్‌డిటి జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం, డిస్టిక్ లెవెల్ కాంప్ర హెన్సివ్ అబార్షన్ కేర్ కమిటీ మీటింగు జరిగింది.ఇందులో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో 161 రిజిస్టర్ స్కాన్ సెంటర్స్ ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు ప్రోగ్రాం ఆఫీసర్ ద్వారా పర్యవేక్షి స్తున్నారని తెలిపారు జిల్లాలో ఆడపిల్లల సంఖ్య తగ్గకుండా ఉండేందుకు డేకాయ్ ఆపరేషన్ ద్వారా ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్, మహిళా పోలీసులు, ఎన్జీవో ద్వారా స్కాన్ సెంటర్స్ ను పర్యవేక్షి స్తున్నారని అన్నారు ఆడబిడ్డ కలిగి రెండవసారి గర్భం ధరించిన గర్భవతులను సెకండ్ ట్రై మిస్టర్‌లో అబార్షన్ అయిన వారి వివరాలు సేకరిం చి వారు ఎక్కడ స్కాన్ చేయించుకున్నారు, ఎక్కడ అబార్షన్ అయింది, ఆడిట్ చేస్తున్నామని తెలిపారు. పిసి అండ్ పిఎన్‌డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల శాతం తక్కువగా వున్న ఏరియా ల్లో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ గురించి అవగాహన కార్యక్రమాలు విరివిరిగా జరపాలని, ఉప జిల్లా వైద్యాధికారులను డెమో విభాగం వారిని ఆదేశించారు, తర్వాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు సూచనల మేరకు డాక్టర్ ప్రమోద (ఎఫ్ఓజీ ఎస్ఐ సెక్రటరీ) గైనకాలజిస్టులేని చోట మా ప్రైవేటు గైనకాలజిస్టును స్కాన్సు చేయుటకు తాము సహకరిస్తామని, ఉచితం గా కొంతమందికి స్కాన్ కూడా చేస్తామని చెప్పారు కాంప్రహెన్సు అబార్షన్ కేర్ కమిటీలో భాగంగా ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ ప్రైవేటు గైనకాలజిస్టు ఎంటిపి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు, ప్రతి నెల వారి దగ్గర జరిగిన అబార్షన్స్ వివరాలు డిఎంఅండ్‌హెచ్ఓ ఆఫీసుకు పంపాలని సూచించారు. సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవిబాబు, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ కాజా మొనిద్దీన్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ ప్రమోద, డాక్టర్ డేవిడ్ చక్రవర్తి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ వినయ్, డాక్టర్ సుధా, డి పిహెచ్ ఎన్ఓ అరుణ, ఎన్ జీ వోస్ డెమో భారతి సిబ్బంది పాల్గొన్నారు

# చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న పురస్కరించుకుని జూన్ 2వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఆప్ కాస్ట్), జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మన భూమిని కాపాడుకుందాం అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వ హిస్తున్నామని జిల్లా సైన్స్ సమన్వయకర్త డి.వి.సుబ్బా నాయుడు , జన విజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు డా.వి.వి. శివారెడ్డి, సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ స్థాయి విద్యార్థులు అందరూ పాల్గొన వచ్చునని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 9581885758, 9398722704 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.విజేతలకు జూన్ 5న జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సభలో బహుమతులు అందజేస్తా మని పేర్కొన్నారు.

# జూన్ 1న నగర సంకీర్తన



వేంపల్లె మేజర్ న్యూస్: జూన్ 1వ తేదిన హనుమత్ జయంతి సంద ర్భంగా వేంపల్లెలోని శ్రీ ఆంజనేయ స్వామి భజన బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వ హించనున్నట్లు ఆ బృందం తెలి పింది. ఉదయం 5 గంటలకు స్థాని క మెయిన్ బజార్లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి అమ్మ వారిశాల మీదుగా పప్పులబజార్, గాంధీరోడ్డు, కడపరోడ్డు, సుబ్రమణ్యం స్వామి గుడి, గాండ్లవీధి, పాతపేట మీదుగా నగర సంకీర్తన ఉంటుం దన్నా రు. మండల ప్రజలందరూ ఈ నగర సంకీర్తనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వంట ఏజెన్సీలకు శిక్షణ తరగతులు





ఒంటిమిట్ట మేజర్ న్యూస్.29 మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం వంట ఏజెన్సీలకు శిక్షణా తరగతులు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట ఎంఈఓ జి. వెంకటసుబ్బయ్య, అదనపు ఎంఈఓ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ వంటల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ వంట చేసేటప్పుడు ఏకాగ్రత ముఖ్య అవసరమన్నారు. చిత్తశుద్ధి లేనప్పుడు ఏ పని చేయలేమని ఒక పని చేసే టప్పుడు ఇతర పనులపై మనసు మరల్చకూడదన్నారు. వంటల వీడియోలను ఏజెన్సీలకు చూపించి వంటలపై మెలకువలను వివరించడం జరిగింది. పర్యవేక్షణ బాధ్యతలు అదనపు ఎంఈఓ ప్రభాకర్ నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ గా ఎం.ఎల్ వెంకటసుబ్బయ్య, స్ట్రాంగ్ టీచర్ గా అవ్వారు రెడ్డయ్య, మాస్టర్ ట్రైనర్గా దస్తగిరమ్మ వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలలోని మధ్యా హ్న భోజన పథకం చేసే విధానాన్ని మెలకువలు వివరించారు. రోజువారి మెనూలో భాగంగా ఆహారం తయారు చేయు విధానాన్ని వీడియోలు రూపం లో వివరించడం జరిగింది. వంట ఏజెన్సీలకు వంటలపై పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కొత్త మాధవరం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఈశ్వరమ్మకు ప్రథమ బహు మతి, ఒంటిమిట్ట ప్రాథమిక పాఠశాలకు చెందిన కళ్యాణికి రెండవ బహు మతి, ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన భాగ్యలక్ష్మికి మూడో బహుమతి లభించింది. ఈ బహుమతులు ఎంఈఓ అదనపు ఎంఈఓ చేతుల మీదుగా విజేతలకు అందించారు. శిక్షణా తరగతులకు హాజరైన వంట ఏజెన్సీ సభ్యులకు నిర్వాహకులు మధ్యాహ్నం భోజన వసతి కల్పించడం జరిగింది.

# అంగరంగ వైభవంగా కోర్టులో గంగమ్మ జాతర

### భక్తులను ఆకట్టుకున్న విద్యుత్ దీపాలంకరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,బెంగుళూరు రోడ్డు నందు కోర్టు ప్రాంగణంలో వెలసిన గంగమ్మ జాతరను పురస్కరించుకొని అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.బుధవారం సూర్యోదయ పూర్వం నుండి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవానికి పొంగళ్ళు,చీర సారెను సమర్పించి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.బండమీద కమ్మపల్లి భక్తులు మరియు న్యాయవాదుల సహకారంతో ఆలయ కమిటి పర్యవేక్షణలో బుధవారం కోర్టులో గంగమ్మ జాతర పగలు తిరునాల కన్నుల పండుగగా జరిగింది. పట్టణ నలువైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోవడం కొనసాగింది.ఈ సందర్భంగా శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలగకుండా అమ్మవారి దర్శనం సవ్యంగా కొనసాగే విధంగా పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేశారు.కోరు వారి కోరికలను తీర్చే చల్లని తల్లిగా కోర్టులో గంగమ్మ కొలువుదీరిందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఆలయ ప్రధాన అర్చకులు అమరనాథ్ ఆచార్యులు,హరినాథ్ ఆచార్యులు అమ్మవారిని ప్రత్యేకం గా అలంకరించారు.రాత్రికి కీలు గుర్రాలు,మేళతాళాలు,పిల్లనగ్రోవి బృందాల తో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగింది.కోర్టులో గంగమ్మ జాతరలో పెద్దఎత్తున ప్రజలు,భక్తాదులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులు కావడం జరిగింది.విశ్రాంత బ్యాంకు ఉద్యోగి భూక్యా నరసింహులు నాయక్ భక్తుల దాహార్తిని తీర్చడం కోసం ప్రత్యేకంగా ఆలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసి వాటర్ ప్యాకెట్లు,వాటర్ క్యాన్లతో తాగునీటిని అందించారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతతో నిర్వహించాలి





రాజంపేట, మెజర్ న్యూస్  మధ్యాహ్న భోజనం వంట చేసే వారు చాలా రుచిగా వంటలు చేయాలని అన్నమయ్య జిల్లా డిఈఓయు. శివ ప్రకాష్ రెడ్డి కోరారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఉర్దూ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన మండల స్థాయి వంటకాల శిక్షణ కార్యక్రమము మరియు వంటల పోటీలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగిం చారు. మనసుపెట్టి వండితే రుచిగా వస్తుందని ఆయన తెలిపారు. వంట చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వంట చేసే ప్రాంతాలలో ఈగలు దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం బిల్లులు రెగ్యులర్‌గా వస్తున్నాయని తెలిపారు. కుళ్ళిన కోడిగుడ్లు వాడరాదని, పరిశుభ్రమమైన నీటిని వాడాలని తెలిపారు. రాగి జావా తాగడం వలన పిల్లలు ఉత్సాహంగా ఉంటారని వాటిలో చాలా పోషకాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం న్యూట్రిషన్, విటమిన్స్, ప్రోటీన్స్, మినరల్స్, ఫ్యాట్ తదితర పోషక పదార్థాలు ఉన్న మెనూ రూపొందించింది అని తెలిపారు. పిల్లలు బరువు తక్కువ, రక్తహీనత, వయస్సు తగ్గట్టు ఎత్తు పెరగడం లేదని గ్రహించి ప్రభుత్వం పౌష్టిక ఆహారం పిల్లలకు అందించే ఉద్దేశంతో కోడిగుడ్లు, రాగి జావా, చెక్కి శక్తినిచ్చే ఆహారాన్ని మధ్యాహ్న భోజనంలో ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. మధ్యాహ్న భోజనంలో ఫోర్టీ ఫైడ్ రైస్ ఇస్తున్నారని ఈ బియ్యం లో అనేక పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. తాజా ఆకుకూరలు కూరగాయలు వాడాలని మంచి బ్రాండెడ్ నూనెలు వాడాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 100శాతం విద్యార్థులు స్కూల్లోనే భోజనం చేయాలని, ఆ విధంగా  వంటలు చాలా రుచిగా చేయాలని ఆయన కోరారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు వంట పాత్రలుగా ఎప్పటికప్పుడు శుభ్రపరచి ఉంచుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్య క్రమంలో రాజంపేట మండల విద్యాధికారి దాసరి సుబ్బరాయుడు, నందలూరు ఎంఈఓ నాగయ్య, పుల్లంపేట ఎంఈఓ చక్రధర్ రాజు, కోఆర్డినేటర్  జిలాని భాష, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు ముజఫర్ అహ్మద్, రాజగోపాల్ నాయుడు, సుబ్బలక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి గోడ పత్రికల ఆవిష్కరణ



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి గోడపత్రికలను ఆవిష్కరించిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి. బుధవారం పాత మార్కెట్ లోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి జూన్ 1వ తేదీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ పట్టణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ తలపెట్టడం అభినందనీయమని  తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సాయంత్రం భారీ హనుమాన్ విగ్రహంతో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తుల హాజరై విజయవంతం చేయవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు భార్గవి, మురళి, ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీల ప్రసాద్, కమిటీ సభ్యులు చలమా రెడ్డి, వెంకట్నాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామి రెడ్డి, దశరథ రామి రెడ్డి, శివా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లా రెడ్డి, వెంకట్ రెడ్డి, రంగా రెడ్డి, సోపాల వీర పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడు నాదెళ్ల విద్యాసాగర్

**- ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి నాదెళ్ల విద్యాసాగర్ వీరవిధేయుడని మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కితాబునిచ్చారు.మదనపల్లి పట్టణం స్థానిక బెంగుళూరు బస్టాండ్ నందు గల టిడిపి కార్యాలయంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బుధవారం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా హాజరై ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.అలాగే స్థానిక చిత్తూరు బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులకి పంచిపెట్టారు.ఈ సందర్బంగా దుశ్యాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు.పార్టీనే ఊపిరిగా భావిస్తూ నిర్విరామంగా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని కొనియాడారు. దేవదేవుడి ఆశీస్సులు ఆయనపై మెండుగా వుండాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మీ ప్రేమాను రాగాలు ఇలాగే కొనసాగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాయుడు,బాలు స్వామి,బోడెం రాజశేఖర్, మార్పురి చిన్ని, గుత్తికొండ త్యాగరాజు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవీ నాయుడు, బండి అమర,గండికోట గణేష్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీహనుమాన్ శోభాయాత్ర

### మదనపల్లి పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం శ్రీహనుమాన్ శోభాయాత్ర మధ్యాహ్నం సోసైటీ కాలనీలోని స్థానిక శ్రీరామాలయం నుంచి మొదలై కన్నుల పండుగలా సాగింది. ఇందులో భాగంగా జరిగిన బైక్ ర్యాలీలో వందలాదిగా పాల్గొని హిందువులు ఐక్యతను చాటి చెప్పారు. హనుమాన్  జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ పురవీధుల్లో శోభా యాత్ర (బైక్ ర్యాలీ) ముందుకు సాగింది.ఇందులో అగ్రభాగాన హనుమంతుడి విగ్రహ ఊరేగింపులో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. శోభాయాత్రలో పుర ప్రజలు,యువత పెద్ద ఎత్తున  పాల్గొని విజయవంతం చేశారు.తాను నమ్మిన దైవం,ధర్మం కోసం ఏదైనా సమర్పించే శ్రీహనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా ధర్మాచార్యుల మార్గదర్శకంలో ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగిందని అధ్యక్షులు ప్రాంత సంయోజక్ పిన్నం వెంగళరావు, ఆర్.ఎస్.ఎస్. బయ్యా వాసులు పేర్కొన్నారు. హిందువులుగా తరలివచ్చి హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని,సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ఈ ర్యాలీలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, వరదారెడ్డి నారద రెడ్డి, బండి బాలాజీ, జర్మన్ రాజు, బండి ఆనంద్, దారం అనిత పాల్గొన్నారు.

## కిరణ్ కిశోర్‌కు వైవీయూ డాక్టరేట్



కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి మూరతోటి కిరణ్ కిశోర్‌కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్  ఈశ్వర రెడ్డి తెలిపారు. జంతుశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.టి. వెంకట్రమణా రెడ్డి పర్యవేక్షణలో " కాంప్రెహెన్సివ్ స్టడీ ఆఫ్ ద ఇంపాక్ట్ ఆఫ్ కాడ్మియం టాక్సిసిటి ఆన్ ఫిష్, లెబియో రోహిట " అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రధానం చేస్తూ ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. వైవియూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య  వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఆచార్య. యస్. రఘునాధ రెడ్డి  కిరణ్ కిశోర్‌ను , గైడ్ డాక్టర్ ఎ.టి. వెంకట్రమణారెడ్డిలను అభినందించారు. జంతుశాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్, వెంకట రమణ, డాక్టర్, అనుప్రసన్న, తల్లిదండ్రులు. జేమ్స్ క్రిష్టఫర్, హేతనమ్మ, తమ్ముడు ఉదయ్‌వినయ్, భార్య జసింత రాణి పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు కిరణ్ కిశోర్‌కు అభినందనలు తెలిపారు

## కరెంటు షాక్ కొట్టి నేతన్నకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ మగ్గాలు నేస్తున్న చేనేత కార్మికునికి కరెంటు షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం మదనపల్లె పట్టణంలో జరిగిన ఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక రామాలయం వీధిలో  మగ్గాలు నేస్తున్న హరినాథ్ (36)కు మగ్గాలు నేస్తుండగా కరెంటు షాక్ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ బాధితులని స్థానికులు చికిత్స కోసం వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. ప్రధమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే బాధితుని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

## కడప డిఎస్పీ షరీఫ్



కడప క్రైం, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ రోజు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని కడప డిఎస్పీ షరీఫ్ హెచ్చరించారు బుధవారం నగరంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లా డారు. ప్రజలు, నాయకుల సహకారంతో జిల్లాలో ఎన్నిక లను ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు కౌంటింగ్ కు నాయకులు సహకరించాలని హితవు పలికారు. జూన్ 3 వ తేదీ మధ్యాహ్నం నుంచి కడప లో ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు ఖాళీ చేసి వెళ్ళి పోవాలని చెప్పారు ఆర్టీసి బస్సులను నగర శివారులో మాత్రమే నడపడం జరుగుతుందని తెలిపారు జిల్లా మొత్తం 144 సెక్షన్ అమలులో ఉంటుందని వివరించారు కౌంటింగ్ నేపథ్యంలో షాపులు మొత్తం బంద్ చేయడం జరుగుతుందని అన్నారు కౌంటింగ్ రోజు శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు ఇతర జిల్లాల నుంచి ఎవరు రాకూడదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలను పోలీసుల పరిమిషన్ లేకుండా ఎవరికి ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా అధికారుల సూచనల మేరకు మద్యం షాపులకు సడలింపులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ పరిమిషన్ లేకుండా ఇతర వ్యక్తులు నగరంలోకి రాకూడదని చెప్పారు నగర శివారులో 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ బయట నాలుగు అంచాల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందనివివరించారుపద్మవ్యూహం లాంటి టీం ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ శాంతియు తంగా ఉండాలని కోరారు శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరిం చాలని హితవు పలికారు లేక పోతే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మదనపల్లెలో ప్రశాంత వాతావరణమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్

## మదనపల్లె డిఎస్పీ జి. ప్రసాదరెడ్డి



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజు మదనపల్లిలో గొడవలు అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్ప డమే లక్ష్యమని మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లె సీఐలు యువరాజు, శేఖర్, సద్గురుడు, వల్లి భాష తో పాటు కేంద్ర పారా మిలిటరీ బలగాలతో బుధవారం పట్టణంలోని పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీ ఉన్న సందర్భంగా ప్రశాంత వాతావరణానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ మరియు 144 సెక్షన్ అమల్లో ఉన్నందని చెప్పారు. ఎన్నికల నియమావళిని అనుసరించి మదనపల్లె పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు , బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో మదనపల్లి పట్టణంలో చిత్తూరు బస్టాండు, నెహ్రూ బజారు, అప్పారావు తోట, బెంగళూరు బస్టాండు, మల్లికార్జున సర్కిల్, డాక్టర్ అని బిసెంట్ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్, కదిరి రోడ్డు, మాయాబజార్, చౌడేశ్వరి దేవి ఆలయం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మదనపల్లి డి.ఎస్.పితో పాటు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి యువ రాజు. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర.టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ ఇమామ్ సాహెబ్.మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నివారణే లక్ష్యంగా ప్రతి గురువారం బిసిజి వాక్సినేషన్

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. కొండయ్య

## 2025 నాటికి అన్నమయ్య జిల్లాను టీబీ రహిత జిల్లాగా చేసేందుకు మనమంతా కృషి చేద్దాం

## అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్. శైలజ

రాయచోటి, మేజర్‌న్యూస్: నేటి నుంచి జిల్లాలో బిసిజి వాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందని, టీబీ నివారణే లక్ష్యంగా అన్నమయ్య జిల్లాలో అన్ని సచివాలయాల్లో ప్రతి గురువారం బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరగనున్నట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.... భారతదేశంలో బీసీజీ టీకాను మొట్టమొదటిసారిగా 1948వ సంవత్సరంలో పుట్టిన పిల్లలకు ఇవ్వడం జరిగిందని, 9 నెలల్లోపు పిల్లలకు ఒక డోసు ఈ టీకాను వేయడం జరుగుతోందన్నారు. బీసీజీ టీకా వల్లనే మనదేశంలో చాలావరకు క్షయ నుంచి రక్షణ లభిస్తోందన్నారు. ఇదే బీసీజీ టీకాను అన్నమయ్య జిల్లా లోని అవసరమైన వారందరికీ వేసి టిబి లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా లో 2025 నాటికి టిబి నివారణే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా లో గత రెండు వారాలలో 21,404 వ్యాక్సినేషన్లను వేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో 473,742 వ్యాక్సిన్లు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా తెలిపారు. ఈనెల 30న అన్ని సచివాలయాలలో క్రింద పేర్కొన్న వారికి బీసీజీ వ్యాక్సిన్ లను అందిస్తున్నట్లుగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొండయ్య పేర్కొన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో క్షయ వ్యాధితో బాధపడుతూ మందులు వాడి టిబి వ్యాధి నయం అయిన వారికి ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. అలాగే క్షయవ్యాధిగ్రస్తుల కుటుంబసభ్యులకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, ధూమపానం సేవించే వారికి, 60 సంవత్సరాలు పైబడిన వయస్సు కలవారికి, 18 సంవత్సరాలు వయస్సు పైబడి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ కలవారికి ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ బిసిజి టీకాను జిల్లాలోని అన్ని సచివాలయంలలో ప్రతి గురువారం 3 నెలలు పాటు ప్రత్యేక శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది ద్వారా టీకా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో... గ్రామ పంచాయితీ అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని, టిబి ఛాంపియన్లను సమన్వయపరచుకొని ఈ టీకా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేస్తూ బిసిజి వాక్సిన్ కార్యక్రమును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. శైలజ మాట్లాడుతూ.... బిసిజి టీకా పంపిణీ కార్యక్రమంకు అన్నమయ్య జిల్లా ఎంపిక అయినందున మన జిల్లాలో ప్రతి గురువారం బిసిజి టీకా పంపిణీ చేయడానికి జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారుల సహాయ సహకారాలతో అన్ని సచివాలయాలలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు... ఈ టీకా కార్యక్రమం ఎక్కడ అయితే జరుగుతుందో సంబంధిత ఆరోగ్య సిబ్బంది ముందుగానే అక్కడి ప్రజలకు వాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసి వారి యొక్క సమ్మతి తో ఈ టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రజలు అందరు అపోహలు వీడి స్వచ్ఛందముగా ముందుకు వచ్చి టిబి రహిత సమాజం కోసం పాటుపడాలని తెలియచేశారు.

# కరువు రైతుకు సాగునీటి ప్రాజెక్టులే శరణ్యం

మొదటిపేజీ తరువాయి



తగ్గిస్తారని అనుమానాలు ఈ ప్రాంతంలోని రైతులు ఆందోళన చెందు తున్నారు ఎగువ ప్రాంతాల్లో కురిసే వర్షాలకు అక్కడి నుంచి వచ్చే వరద నీరు అంతా కుందూనదిలో వృధాగా పోతుంది. ఆ జలాలను ఒడిసి పట్టుకోవాలం టే రాజోలి రిజర్వాయర్ నిర్మాణంతో సాధ్యపడుతుంది రిజర్వాయర్ ఎక్కువ సామర్థ్యంతో నిర్మిస్తేనే అందుకు తగినట్లుగా నీటి జలాలు నిల్వ ఉంచుకోవచ్చు ఈ జలాశయం నిర్మాణంతో జిల్లాలోని ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం కడప ప్రాంతాల్లోని రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉం టుంది. రాబోయే రోజుల్లో చేపట్టబోయే పరిశ్రమలు కూడా నీటి వనరుగా మారనుంది. కుందూ నదిపై రాజోలి జలాశయం నిర్మించాలని అప్పటి దివం గత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 24 డిసెంబర్2008లో రా జోలి రిజర్వాయర్ నిర్మాణానికి పెద్దముడియం మండలంలో శంకుస్థాపన చేశారు. అప్పట్లో ఈ రిజర్వాయర్ నిర్మాణానికి ముందడుగు పడలేదు. ఆ తర్వాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాజోలి రిజర్వా యర్ నిర్మాణంపై తిరిగి ఆశలు చిగురించాయి. 2 95 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే ఈ రిజర్వాయర్ కు 9.286.34 ఎకరాల భూమి అవసరం అవు తుందని గుర్తించారు. అందులో నెమళ్ల దిన్నె బలపన గూడూరు చిన్నముడి యం ఉప్పలూరు గరశలూరు గ్రామాలను ముంపు గ్రామాలుగా గుర్తించారు ఈ జలాశ నిర్మాణానికి రూ 1,357.10 కోట్లు కేటాయించారు ముంపు బాధి త రైతుల నుంచి ఒప్పంద పత్రాలు తీసుకొని ఎకరాకు రూ 12.50 లక్షలు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు ఇంతవరకు ఆ రైతులకు పరిహారం ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆందోళన చేస్తున్నారు ఈ రిజర్వాయర్ నిర్మాణంతో 91 వేల ఎకరాలకు సాగునీటికి ప్రయోజనం కలిగించేందుకు ఏర్పాటు చేశారు రైతులు ముంపు గ్రామాలు నిర్వాసితులకు నష్టపరిహారం పం పిణీ జాప్యం జరగకుండా పరిహారం అందిస్తేనే సాగునీరు అందుకునే రైతుల ప్రయోజనాలు ఈ డ్యామ్‌తో ముడిపడి ఉన్నాయి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఈ ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారు ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మైదుకూరు బహిరంగ సభలో రా జోలి రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేశామని రైతులకు హామీ ఇచ్చారు ఎన్నికల సమీపిస్తుండడంతో రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి రైతుల నష్టపరిహా రంలో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది అయితే రిజర్వాయర్ నిర్మాణానికి సం బంధించి డిజైన్‌లో తెలిపిన విధంగా భూ సేకరణలో ముంపు గురై భూముల న్నీ తీసుకోవాలని పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతు న్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత కొత్తగా ఏర్పడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజోలి రిజర్వాయర్ నిర్మాణం పై శ్రద్ధ చూపాలని కెసి కాలువ పరిధిలోని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

# కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

నిర్వహించేందుకోసం సెక్టోరియల్ అధికారుల నియామకం, సీసీటీవీల ఏర్పాటు, 133, 144 సెక్షన్ లను అమలు చేస్తున్నామన్నారు. అలాగే అదనపు బ్యారీ కేడింగ్, సీసీటీవీల ఏర్పాటు చేపట్టామని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి హింస జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొబైల్ పికెట్స్, మొబైల్ పార్టీలను, నైట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని, గొడవలు చేసేవారిని, రౌడీషీటర్లను గుర్తించి బైండోవర్ చేశామన్నారు. జిల్లా అంతా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేం దుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామన్నారు.అనంతరం నియోజక వర్గాల వారీగా డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సంబంధిత ఆర్.ఓ. లతో కౌం టింగ్ సన్నద్ధతపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఆర్వో గంగాధర్ గౌడ్, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మధుసూదన్, వెంకట రమణ, కౌసర్ బాను, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చంద్ర మోహన్, సెక్టోరల్ అధికారులు, ఎన్ఐసి డిఐఓ, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ భావుకతకు అద్దం పట్టిన నండూరి ఎంకి పాటలు

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: నండూరి సుబ్బారావు ఎంకి పాటలు తెలుగు సాహిత్యంలో ప్రణయ బావుకతకు,పదాల పొందికకు కొత్త అందాలు చేకూర్చాయని, ప్రతి పాటలో శృంగార మాధుర్యం తొణికిసలా డుతోందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. నండూరి వారి 67వ వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో నండూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎంకి పాటల్లో మాండలిక పదాల సొంపు , పొందిక తెలుగు నేలకు పరిచయ మేనని,పల్లెపడచు పూలతో కొప్పు చుట్టి, రూపాయ బిళ్ళంతబొట్టు పెట్టి,గోచి చీర గట్టి వయ్యారం గా నడుస్తుంటే మనవాళ్లు ఎంకిలా ఉందని వర్ణించడం పరిపాటే నని,ఎంకి నాయుడు బావల ప్రణయ సన్నివేశాలను నండూరి నవరసాలతో మహాద్భుతంగా రచించారని, తెలుగింటి ఆడపడుచులకు మరో పేరు ఎంకి అని కొనియా డారు. కవి వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ 1926లో ప్రచు రితమైన ఎంకి పాటలు పెద్ద దుమారం లేపాయని,ఎంకి పాటలు చదివితే ఎవరైనా కూని రాగాలు తీయాల్సిందేనని, అప్పట్లో ఎంకి పాటలోక సంచలన మని, విశ్వనాథ లాంటివారే ఆ పాటల మోజులో పడ్డారంటే మనం అర్థం చేసు కోవచ్చునని, ఆ రోజుల్లో నండూరి వారు సభల్లోఎంకి పాటలు పాడు తుంటే జనం తన్మయత్వంతో వినే వారని అన్నారు. కార్యక్రమంలో గంగయ్య, బాల ఓబయ్య, తపలిస్టు గంగయ్య, జ్యోతి జార్జి, కొండయ్య పాల్గొన్నారు.

# గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు



సిద్ధవటం మేజర్ న్యూస్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గము నుండి సుగవాసి బాల సుబ్రమణ్యం అత్యధిక మెజార్టీతో గెలుపొం దాల ని సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామ దేవత గంగమ్మ అమ్మ వారికి బుధవారం కూటమి సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ ప్రభుత్వములో ఎన్నో ఇబ్బందులు పడ్డామని అన్నారు. ప్రజల ఆశీస్సులు చంద్రబాబు నాయుడుకు మెండుగా ఉన్నాయన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్. కేసు నమోదు



రామాపురం మేజర్ న్యూస్:- అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను డి టి ఎఫ్ రాయచోటి ఎస్సై ఎల్ఆర్ పల్లి ఎస్ ఇ బి అధికారులు కలసి బుధవారం అదుపలోకి తీసుకొని రామాపురం పోలీస్ స్టేషన్లో అప్ప గించారు. మండలంలోని జాతీయ రహదారి ఆదర్శ పాఠశాల వద్ద అక్ర మం గా ఇసుక రవాణా చేస్తున్న ఏపీ 39 యు ఆర్ 15 71 నెంబర్ గల ట్రాక్టర్తో డ్రైవర్ వెంకటేశును అదుపులోకి తీసుకొని డిటిఎఫ్ రాయచోటి ఎస్సై లక్కిరెడ్డిపల్లి ఎస్ఇబి అధికారులు కలిసి అదుపులోకి తీసుకొని రామా పురం పోలీసులకు అప్పగించగా ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టండి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని ఎంపీడీవో పోలప్ప ఆదేశించారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ సాయి లీల ఉమా మహేష్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా వర్షాకాలం దృశ్య మారుమూల గ్రామాలలో తాగునీటి కాలుష్యం, పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని సూచించారు. మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తేవాలన్నారు. మారుమూల గ్రామాలలో ముందస్తుగా తాగునీటి ట్యాంకులు శుభ్రం తో పాటు పారిశుధ్యం పై అవగాహన, ముందస్తుగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సహకారంతో ఆరోగ్య సూత్రాల పై ప్రజలకు అవ గా హన కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరా తోపాటు చేయూత నిధులు బ్యాంకు ఖాతాలో జమ చేశామని లబ్ధిదారులు పొందాలని సూచిం చారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో మండల స్థాయి అధికారులు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్‌కు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్‌లో చోటు



నందలూరు ,మేజర్ న్యూస్ నందలూరుకు చెందిన డాక్టర్ పసుపు లేటి శంకర్ పేరు వివరాలను తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ నందు నమోదు చేశా మని అందుకు జరిగే కార్యక్రమములో పాల్గొనాలని హైదరాబాద్ కు చెందిన కళానిలయం సాంస్కృతిక సేవా విభాగ ము నుంచి ఆహ్వానము అందింది. భారత రత్న డాక్టర్ బాబూసాహెబ్ అంబే ద్కర్ 133వ జన్మదినోత్సవ సందర్భం గా ఈనెల 30వ తేదీన హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో కార్యక్రమము ఉంటుంది. డాక్టర్ శంకర్ పాఠశాల కళాశాల విద్యార్థులకు మానసిక ఒత్తిడి నివారణ, వ్యక్తిత్వ వికాసము నైపుణ్యము జాతీయ సమైక్యత లతో పాటు ధార్మిక ఉపన్యాసాలు ఉచితంగా ఇస్తుంటారు. శంకర కు ఇటీవల ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు దైవిక విభాగములో గౌరవ డాక్టరేట్ ఇచ్చివున్నారు. ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షు డుగా వైస్సార్ జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా, కడప రాజరాజేశ్వరి బీపిఆర్ భవద్గీత సత్సం గము గౌరవ అధ్యక్షులుగా వున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫస్ట్ బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు, న్యూఢిల్లీ లో స్వర్ణ నంది అవార్డు, దేశములోని 8 సంస్కృత విశ్వావిద్యాలయాల ఛాన్సెలర్లు తిరుపతిలో సనాతన ధర్మ సారథి బిరుదు ఇచ్చారు. తెలుగు బుక్‌లో శంకర్‌తో పాటు ఎస్ వి యూనివర్సిటీ మాజీ వైసె ఛాన్సెలర్ కొలకులూరి ఐనాక్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంక టయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత వేలు ఆనందాచారి ,కేంద్ర ప్రభుత్వ నాటక అకాడమీ సభరాలు డా.భారతి వివరాలు నమోదయ్యాయి. ఈ పుస్తకములో తనకు చోటు దక్కడము చాలా సంతోషంగా ఉందని శంకర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని కేసాపురం గ్రామం రెడ్డి వారి పల్లె క్రాస్ రోడ్డు వద్ద బుధవారం బుల్లోరా వాహనం ద్విచక్ర వాహనం ఢీకొనడంతో షాహినా 62 వయసుగల మహిళ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. షాహినా ఆమె కుమార్తె తస్లీమ్ అబ్దుల్ రెహమాన్ అనే ముగ్గురు మదనపల్లి నుండి చిన్నమండెం వైపు ద్విచక్ర వాహనం పై వస్తుండగా కేసాపురం గ్రామం రెడ్డివారి పల్లి దగ్గర వెనుక నుంచి అతివేగంతో వస్తున్న బొల్లోరు వాహనం ఢీకొనడంతో షాహినా బలమైన రక్త గాయాలు కావడంతో చెవుల నుండి నోటి నుండి రక్తం కారుతుండగా స్థానికులు 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు షాహినాను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసిన చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో అమ్మ నా న్న వృద్దా శ్రమంలో నివాసం ఉంటున్న బజంత్రి సూర్యప్రకాష్(65) అనే వృద్ధుడు అనారోగ్యం చేత చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో శ్రీ అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదా యం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సి ఇ ఒ మల్లికార్జున, ట్రేజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహా యం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

# బీసీజీ టీకాతోనే టీబి వ్యాధి నివారణ



నందలూరు మేజర్ న్యూస్ బీసీజీ టీకా తోనే టీబీ వ్యాధి నివారించ వచ్చని మండల ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ కే శరత్, కమల్, డాక్టర్ విశ్వనాధులు తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత ప్రభుత్వము రాష్ట్ర సహకారం తో వయోజనులకు అనగా 60 సంవత్సరములు వయస్సు నిండిన వారి అందరికీ మరియు 18 సంవత్సరాల వయసు నిండి 60 సంవత్సరాల వయసులోపు ఉండిన వారికి, 5 సంవత్సరాల క్రిందట టి.బి వ్యాధి వచ్చి తగ్గిన వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగ త్రాగుతూ చాలించిన వారికి ఇప్పుడు పొగ త్రాగేవారికి, టీబి వ్యాధిగ్రస్తులతో ఎక్కువ సంబంధాలు ఉన్న వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నవారికి, టీబీ వ్యాధి ఎక్కువగా వస్తున్నదని గుర్తించి వారికి బీసీజి టీకాలు వేసి వ్యాధిని నివారిం చాలని సూచించారు. నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామా లలో ప్రతి గురువారము బీసీజీ టీకా కార్యక్రమము నిర్వహించెదరు. బీసీజీ టీకా గురించి మీకు దగ్గరలోని ఉపకేంద్రములో ఆశా కార్యకర్తలను, ఆరోగ్య కార్యకర్తలను, ఎంఎల్‌హెచ్‌పి లను సంప్రదించవలెనని కోరారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



సిద్ధవటం మేజర్ న్యూస్ జూన్ 4 తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన, టపాసులు కాల్చినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన మైన చర్యలు తప్పవని డిఎస్పీ రమాకాంత్ హెచ్చరించారు. సిద్ధవ టం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలైన మాచుపల్లి, టక్కోలు, కడపాయపల్లి, దేగన వాండ్లపల్లి, మంగన వాండ్ల పల్లిలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామాల్లోని ప్రజలకు, రాజకీయ నాయకు లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలో ఈనెల 30వ తేదీ నిర్వహించే సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం పాత బస్టాండ్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ 1970 సంవత్సరంలో బెంగాల్ లోనే కలకత్తా నగరంలో మే 30న సిఐటియు ఆవిర్భవించిందని తెలిపారు. త్యాగం పోరాటం నినాదంతో 54 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు సిఐటియు నిర్వహిస్తూ ఉందని చెప్పారు. ఉద్యోగులు, స్కీం వర్కర్లు, ఆప్కాస్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై సిఐటియు పనిచేస్తుందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కరువు, ఆపద వచ్చినప్పుడు సిఐటియు స్పందిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేసినప్పుడు వాటిపై పెద్ద ఎత్తున సమ్మెలో నిర్వహించిందని తెలిపారు. దేశంలో సమ్మె నిర్వహించినప్పుడు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వ సంస్థలను కాపాడాలని సిఐటియు పోరాటం నిర్వహిస్తుం దన్నారు. ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, రైల్వే, డిఫెన్స్, బ్యాంకులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తూ ఉందనే పేర్కొన్నారు. ఈ తరుణంలో జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం వచ్చే ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కార దిశగా ఆలోచించే విధంగా ఉండాలని కోరారు. సమావేశంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య ఆటో నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘర్షణలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎన్నికల ప్రత్యేక డిఎస్పీ రమాకాంత్



సిద్ధవటం, మేజర్ న్యూస్ : జూన్ 4 తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన, టపాసులు కాల్చినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠినమైన చర్యలు తప్పని డిఎస్పీ రమాకాంత్ హెచ్చరించారు. సిద్ధవటం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలైన మాచుపల్లి, టక్కోలు, కడపాయపల్లి, దేగన వాండ్లపల్లి, మంగనవాండ్ల పల్లిలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లోని ప్రజలకు, రాజకీయ నాయకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు ప్రవేశించకూడదని, వారి బంధువులు కూడా ఉండరాదన్నారు. ఏదైనా ఘర్షణలు జరిగితే వారి బంధువులతో పాటుగా గృహ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రధానంగా యువత గొడవల్లో తలదూర్చవద్దని కేసుల్లో ఇరుక్కుంటే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోతారని సూచించారు. ప్రజలు ఎటువంటి గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం ఎస్ఐ పెద్ద ఓబన్న పాల్గొన్నారు.

## ఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు




బద్వేలు, మేజర్‌న్యూస్: ఈనెల 30వ తేదీన సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పిఎస్ భవనం నందు ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు సిఐటియు సభ్యులందరూ బద్వేలు సిఐటియు ఆఫీసుకు చేరుకోవాలని సిఐటియు నాయకత్వాన్ని కోరారు. ఈ ఆవిర్భదినోత్సవానికి ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు అలాగే సిఐటియు ఏర్పడి 54 సంవత్సరాలు కావస్తుంది 1970లో సిఐటియు ఆవిర్భవం జరిగింది ఆ రోజు నుండి ఈరోజు వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా ఏ సమస్య వచ్చినా పరిష్కారం దిశలో ఆలోచన చేస్తుందన్నారు సిఐటియు ఆవిర్భవ జెండా ఆవిష్కరణ జయప్రదం జరపాలని సిఐటియు అనుబంధ రంగాలైన ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ప్రభుత్వాలు కార్మికుల పట్ల కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించినప్పుడు వెంటనే స్పందించి కార్మికులకు అండగా నిలిచి వారిని చైతన్య మార్గంలో నడిపించడంలో సిఐటియు దేశంలోనే మొదటిగా నిలుస్తుందని అన్నారు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఒక పండుగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజి రాయప్ప వెంకటేష్ శీను మోక్షమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ :ఆటో బోల్తా పడి ఇద్దరు, బోల్తా పడ్డ ఆటోను ఢీకొని మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి జిల్లా ఆస్పత్రిలో చేరారు. ఘటనపై మదనపల్లి తాలూకా సిఐ శేఖర్ ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు.. మదనపల్లె రామగోపాల్ నాయుడు వీధికి చెందిన ప్రమీల (30) బసినికొండకు చెందిన ఆటో డ్రైవర్ ముబారక్ తో కలిసి సిపిఎం నుండి మదనపల్లికి వస్తుండగా ఆటో ఐదవ మైల వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. బోల్తా పడిన ఆటోను వెనకనే వస్తున్న మరో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఢీకొట్టడంతో బైకుల ప్రయాణిస్తున్న స్థానిక అనంతయ్య బంగ్లాకు చెందిన ఆఫ్రిన్ (30), సుఫియా (15) మొత్తం నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు 108 వాహనములు చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించగా అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించారు. ప్రథమ చికిత్స అనంతరం ప్రమీల పరిస్థితి విషమించడంతో డాక్టర్లు తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## పాఠ్య పుస్తకాలను పరిశీలించిన డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలంలోని ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ ఎం. సుందర్ బాబు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింటులను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి పరిశీలించినట్లు ఎంఈఓ సుందర బాబు తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థులకు ఎటువంటి జాప్యం లేకుండా వేగవంతంగా పుస్తకాలను ఆయా పాఠశాలలకు అందజేయాలని డీఈవో ఆదేశించినట్లు సుందర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎస్ లు అరుణ, సుబ్రహ్మణ్యం, డిఇఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు..!



పీలేరు మేజర్‌న్యూస్ : ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా, వచ్చే నెల 4న రాయచోటిలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ జరగనున్న సందర్భంగా, అభ్యర్థులు,ఐడి కార్డు కలిగిన కౌంటింగ్ ఏజంట్లు తప్ప మరెవ్వరూ రాయచోటికు వెళ్ల కూడదని,రాయచోటి డిఎస్పీ రామచంద్రా రావు, స్పెషల్ డిఎస్పీ మోహన్ రావు అన్నారు. వారు పీలేరు పోలీస్ స్టేషన్ ఆవరణలో వచ్చే నెల 4న రాయచోటిలో జరిగే ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచనలు, సలహాలిచ్చారు. నాలుగోతేదీ ఫలితాలు వెలువడుతున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్, సి.ఆర్ పి.సి., 30పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, సాధారణ పౌరులకు అనుమతిలేదని అన్నారు. అలాగే నలుగు ఒక చోట ఉండడం, గుంపులుగా గుమిగూడడం లాంటివి చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలతో పోలీస్ బందోబస్తు నడుమ కట్టుదిట్టమైన భద్రతతో కౌంటింగ్ జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజంట్ల వాహనాలు ఎక్కడ అనుమతిస్తే అక్కడే పార్కింగ్ చేసుకోవాలని, అనవసరంగా ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే వాహనాలను పోలీస్ స్టేషన్ తరలిస్తామన్నారు. 4న ఫలితాలు వెలువడిన తర్వాత పోలీస్ వారి అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా తయారు చేయడం,విక్రయించడం, కాల్చడం లాంటి శాంతి భద్రతకు విఘాతం కల్పిస్తే శిక్షార్హులౌతారని హెచ్చరించారు. లాడ్జీల్లో ఉండడం, మధ్యపానం సేవించడం విందులు వినోదాలకు అనుమతులు లేవన్నారు. గెలిచిన అభ్యర్థులు విందులు, వినోదాలు ఏర్పాటు చేయడం,ఓడిన అభ్యర్థి వర్గానికి చెందిన వారిని ఉద్దేశించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా పూర్తిగా పోలీసువారికి సహకరించాలని పలు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి, కలకడ సిఐ శ్రీనివాసులు, కలికిరి సిఐ మోహన్, వాయల్పాడు సిఐ పులిశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో దేశభక్తి గేయాలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ బుధవారం విద్యార్థులకు దేశభక్తి గీతాలను నేర్పించారు.మహాకవి గురజాడ అప్పారావు రచించిన దేశమును ప్రేమించుమన్నా..మంచి అన్నది పెంచుమన్నా.. అనే దేశభక్తిగీతమును దాదాపీర్ పాడి విద్యార్థులచే పాడించారు. ఈదేశభక్తి గేయం పాడటంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించారు. అనంతరం తస్లీమ్, రితిక, నిహారిక,అలియా తదితర విద్యార్థులు పలు సినిమా పాటలకు నృత్యం చేసి భారీ సంఖ్యలో గ్రంథాలయానికి హాజరైన విద్యార్థులను అలరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆఫ్రిది, పాఠకులు లక్ష్మీనారాయణ, మహబూబ్ బాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### నకిలీ పట్టాలు తయారు చేస్తున్న భూ కబ్జా దారులపై

# క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**బద్వేలు ఆర్డిఓ గోపవరం బద్వేలు ఎమ్మార్వోలను సస్పెండ్ చేయాలి**

**రెవెన్యూ అధికారులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి భూ పోరాట కన్వీనర్ బి నారాయణ**




బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని,మడకలవారిపల్లె చెన్నంపల్లి,గుంతపల్లె పంచాయతీలోని సర్వే నెంబర్లలో భూ కబ్జాదారులు దొంగ పట్టాలు తయారుచేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వారి పైన బద్వేలు, గోపవరం ఎమ్మార్వోలు, బద్వేలు ఆర్డీవోలు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారిని వెంటనే సస్పెండ్ చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భూపోరాట కన్వీనర్ బి.నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బద్వేలు పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి భూ పోరాట కన్వీనర్ బి.నారాయణ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో రోజురోజుకు దొంగ పట్టాదారులు నకిలీ పట్టాలు తయారుచేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వారికి రెవెన్యూ అధికారులు అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయి అని ఏమో అని అర్థమవుతుందన్నారు లేకపోతే అలాంటి వారి పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని వారిపైన ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని వారు డిమాండ్ చేశారు అలాగే బద్వేలు మండలం చెన్నంపల్లి సర్వేనెంబర్ 1779 ,1802, 1801, 1779/1 ప్లాట్ నెంబర్లు 11 ,12,340,189,190, 36 గోపవరం మండలం మడకలవారిపల్లె మహమూద్ కాలనీలో సర్వేనెంబర్ 985,869, 953.ప్లాట్ నెంబర్‌లలో 330,316,329,91,32,145,146, 119,5 ప్లాట్లు ఎన్జీవో కాలనీలో 30 ప్లాట్లు. అలాగే స్మశాన స్థలంలో ఆర్యవైశ్య కమర్షియల్ కాంప్లెక్స్ బద్వేలు మండలం సర్వేనెంబర్ 922/2.1.5. ఒక ఎకరం స్థలం మడకలవారిపల్లె 977/3 ,2.34. ఎకరాలు స్థలం సైనిక్ నగర్ సర్వేనెంబర్ 1779 ప్లాట్ నెంబర్85,86,101,102,2007. చెన్నంపల్లి అక్రమ నిర్మాణం 1581,284. ప్లాట్స్954,969,970. సర్వే నెంబర్లలో దాదాపు 2000 ఎకరాలు కబ్జా గురవుతుంటే ఎమ్మార్వోలు గాని ఆర్డీవో గాని స్పందించకపోవడం దారుణమన్నారు. పట్టణంలో రోజురోజుకు భూకబ్జాదారులు ఎక్కువైపోయి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటే వారికి కొందరు రెవెన్యూ అధికారులు పుష్కలంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి అండదండలతో రోజురోజుకు నకిలీ పట్టాలు తయారుచేసి భూకబ్జాదారులు కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వాటిలో రెవెన్యూ అధికారులు కూడా ముడుతున్నాయని వారన్నారు బద్వేలు ఆర్డీవో వచ్చిన తర్వాత కొందరిపైన ఎప్ఐఆర్ నెం.112/2022.తేదీన9-5-2022.120.420,466,467,468,బి. రమణారెడ్డి గోపవరం,ఎమ్మార్వో471,471&,472,474,475, డబ్లు. 34 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి మిగతా వారి పైన కొల్లేడ్ కావడం వలన విచ్చలవిడిగా నకిలీ పట్టాల తయారుచేసి స్థలాలు అమ్ముతున్నారన్నారు మిగతా వారిని ఎందుకు కేసు నమోదు చేయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఆర్డీవో వచ్చిన తర్వాత భూ కబ్జాదారులు విపరీతంగా దొంగ పట్టాలు తయారు చేసి అమ్ముకోవడం జరుగుతుందన్నారు బద్వేలు ఆర్డీవో బద్వేలు,గోపవరం ఎమ్మార్వో కూడా భూకబ్జారులకు కొమ్ముకాస్తున్నారని బద్వేలు పట్టణంలో ప్రజలు అనుకుంటున్నారని వారు అన్నారు లేకపోతే అలాంటి వారి పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల పైన సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయించాలని బద్వేలు గోపవరం ఎమ్మార్వోలు మరియు ఆర్డిఓను సస్పెండ్ చేయాలని రోజురోజుకు ఎక్కువ అవుతున్న నకిలీ పట్టాల సూత్రధారులను తక్షణమే వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని వారు తెలిపారు. లేనిపక్షంలో భూ పోరాట కమిటీ మరియు డివైఎఫ్ఐ యువజన సంఘం మిగతా ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్,షరీఫ్,గంగనపల్లి నాగార్జున డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఆంజనేయులు,ఇమ్మానీలు సురేంద్ర కెవిపిఎస్ నాయకులు సగిలిరాయప్ప మహిళా సంఘం నాయకులు మోక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు లేని సమాజం ఏర్పడాలి




యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినోదంతోటి విజ్ఞానం అనే అంశంపై బుధవారం జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలలో వినోదంతో కూడిన విజ్ఞానం రావాలంటే చిన్నచిన్న సైన్స్, మెజీషియన్ల ద్వారా పిల్లలకు నేర్పించడం సాధ్యమవుతుందన్నారు. సైన్స్ మ్యాజిక్ చేసి అందులో లాజిక్ తెలియజేస్తూ పిల్లలకు వాటిపై పిల్లలకు అనే అంశాలను వారితోనే చేయించదంతోపాటు, పిల్లలు చేయడం వల్ల వారిలోని సృజనాత్మక శక్తి పెరిగి మూఢనమ్మకాలు లేని ఒక మంచి శాస్త్రీయ సమాజం ఏర్పడాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ అధికారి యన్.ఉమాదేవి, గ్రంథాలయ విక్షకులు ఫరూక్, చంద్రశేఖర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, రామలింగారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**వైద్యాధికారి డాక్టర్ మహాలక్ష్మి**




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి అని అందరు డ్రై డే ఫ్రై డే పాటించాలి అని ఇంటిఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు సహకరించి కాలువల్లలో చెత్త చేదారం వేయకుండా చూడాలి అని దీని పై మండల అభివృద్ధి అధికారికి తెలుపడం పూడికలు తీపించాలని అని కోరారు.ప్రజల సహకారం కుడా అవసరం అని కల్లూరు వైద్యాధికారి డాక్టర్ మహాలక్ష్మి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.సోములవారి పల్లె పంచాయతీ లోని ఈశ్వరరెడ్డి నగర్ పెన్నా నగర్ లో ఇంటింటా ఫీవర్ సర్వే,లార్వా సర్వే నిర్వహించి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమము లో సూపెర్వైజర్ బి ఏ వర ప్రసాద్ సి.హెచ్.ఓ.గంగ తులసి, హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య . ఆరోగ్య కార్యకర్త గాయత్రి , ఆశా కార్యకర్తలు కరుణామణి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల శాతం పెంచేందుకు కృషి చేయాలి




కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు గారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లోని సమావేశ మందిరం యందు డిఎంహెూచ్ఓ జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశము మరియు డిస్టిక్ లెవెల్ కాంప్రహెన్సివ్ అబార్షన్ కేర్ కమిటీ మీటింగు జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ నాగరాజు గారు మాట్లాడుతూ జిల్లాలో 161 రిజిస్టర్ స్కాన్ సెంటర్స్ ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు ప్రోగ్రాం ఆఫీసర్ ద్వారా పర్యవేక్షిస్తున్నారని, జిల్లాలో ఆడపిల్లల సంఖ్య తగ్గకుండా ఉండే దానికి డేకాయ్ ఆపరేషన్ ద్వారా ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్, మహిళా పోలీసులు, ఎన్జీవో ద్వారా స్కాన్ సెంటర్స్ ను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఆడబిడ్డ కలిగి రెండవసారి గర్భం ధరించిన గర్భవతులను సెకండ్ ట్రై మిస్టర్ లో అబార్షన్ అయిన వారి వివరాలు సేకరించి వారు ఎక్కడ స్కాన్ చేయించుకున్నారు, ఎక్కడ అబార్షన్ అయింది, ఆడిట్ చేస్తున్నామని తెలిపారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, మాట్లాడుతూ ఆడపిల్లల శాతం తక్కువగా వున్న ఏరియాస్‌లో అవగాహన కార్యక్రమాలు విరివిరిగా జరపాలని ఉప జిల్లా వైద్యాధికారులను మరియు డెమో విభాగము వారిని ఆదేశించారు, తర్వాత జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు గారి సూచనమేరకు డాక్టర్ ప్రమోద గైనకాలజిస్టులేని చోట మా ప్రైవేటు గైనకాలజిస్టును స్కాన్సు చేయుటకు మేము సహకరిస్తామని, మరియు ఉచితంగా కొంతమందికి స్కాన్ కూడా చేస్తామని తెలిపారు. కాంప్రహెన్సు అబార్షన్ కేర్ కమిటీ లో భాగంగా ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ మరియు ప్రైవేటు గైనకాలజిస్టు, రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు, ప్రతి నెల వారి దగ్గర జరిగిన అబార్షన్స్ వివరాలు డిఎంహెచ్ఓ ఆఫీస్‌కి పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవిబాబు, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ కాజా మౌనిద్దీన్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ ప్రమోద, డాక్టర్ దేవిడ్ చక్రవర్తి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ వినయ్, డాక్టర్ సుధా, డిపిహెచ్ఓ అరుణ, ఎన్జీఓ, డెమో భారతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 1న హనుమాన్ శోభాయాత్ర



చక్రాయపేట మేజర్‌న్యూస్: ప్రియమైన ఆత్మ బంధువులందరికీ హనుమజ్జయంతి సందర్భంగా చక్రాయపేటలోని శ్రీ వెంకటేశ్వర రాంచరాయ స్వామి ఆలయాల ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన హనుమాన్ శోభాయాత్రను నిర్వ హిస్తున్నామని చక్రాయపేటకు చెందిన శ్రీ వేంకటేశ్వర రాచరాయ స్వామి ఆలయ అభివృద్ధి చైర్మన్ , అడ్వకేట్ మోపూరి రామాంజనేయ రెడ్డి తెలిపారు.ఈ యాత్ర గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై చక్రాయపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను కలుపుకుంటూ చక్రా యపేట శ్రీ వెంకటేశ్వర రాచరాయస్వామి ఆలయాల వద్ద ముగుస్తుందన్నారు. ఈ శోభాయాత్రకు సమస్త హిందూ బంధువు లందరూ తమ మోటార్ సైకిల్‌లు, కార్లుతో వచ్చి జయప్రదం చేయాలని కోరారు. వాహనాలకు గండి క్షేత్రం వద్దనే కాషాయ జెండాలు కండువాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు సమస్త హిందూ బంధువులందరూ స్వచ్ఛం దంగా పాల్గొని హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సుధాకర్ యాదవ్‌ను కలిసిన పూర్వపు మఠాధిపతి మనవళ్లు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ పుట్ట సుధాకర్ యాదవ్‌ను ప్రొద్దుటూరు లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ ఈశ్వరి దేవి మఠం పూర్వపు మఠాధిపతి శ్రీ వీరబ్రహ్మయ్య చార్యులు మనవళ్లు శ్రీ చెరువుపల్లి జగదీశ్వర చారి ( కడపజిల్లా పార్లమెంటరీ మైదుకూరు నియోజవర్గ విశ్వబ్రాహ్మణ కన్వీనర్) మరియు బ్రహ్మ తేజ (చెరువుపల్లి శ్రీ వేణు స్వామి కుమారులు) ఆయనను శాలువా తో సన్మానించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి ప్రసాదములను ఆయనకు అందజేశారు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# పటిష్టంగా కౌంటింగ్ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

మొత్తం ఫలితాల ప్రకటనను రాత్రి 7 గంటల లోపు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఏర్పాట్లపై అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి పూర్తిగా తెలియజేశామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి మొదటి రాండమైజేషన్ పూర్తి చేసి ఇప్పటికే రెండు రౌండ్ల శిక్షణ పూర్తి చేశామని, మరొక దఫా శిక్షణ ఇస్తున్నామని, నియోజకవర్గ స్థాయిలో కూడా కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రానికి మూడు అంచల భద్రత కల్పించడం జరిగిందని... అవసరమైన మేరకు అదనపు బలగాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ... కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ తర్వాత కూడా జిల్లాలో మొబైల్ పికెట్స్, మొబైల్ పార్టీలను, నైట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని, గుర్తించిన సమస్యాత్మక గ్రామాలలో రాత్రి నిద్ర కూడా చేస్తున్నట్లు చెప్పారు. గొడవలు చేసేవారిని, రౌడీషీటర్లను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, బైండోవర్ చేశామన్నారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులలో నిఘా ఉంచామని, జిల్లాలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా విజయవంతం చేయడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు రంగస్వామి, మోహన్ రావు, హరి ప్రసాద్, రాఘవేంద్ర, లీలారాణి, నోడల్ అధికారులు, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

## ముక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గము నుండి సుగవాసి బాలసుబ్రమణ్యం అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామ దేవత గంగమ్మ అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత జ్యోతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కొబ్బరికాయలు కొట్టామని రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపొందాలని పూజలు చేశామన్నారు ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ ప్రభుత్వములో ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఆయన అన్నారు ప్రజల ఆశీస్సులు చంద్రబాబు నాయుడు కు మెండుగా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యబోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి నాగ ముని రెడ్డి, ఉపాధ్యక్షులు పుత్తరామచంద్రయ్య, నిత్యపూజ స్వామి మాజీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ నాగ ముని రెడ్డి, బూసి కృష్ణారెడ్డి, యువ నాయకులు రాజ నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర , జ్యోతి గంగా నంద రెడ్డి, ఓబులేసు, బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగభూషణం పార్ల శ్రీనివాసులు మండల ముస్లిం మైనారిటీ నేత మహబూబ్ బాషా ( బాబి ) పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో ముందుండాలి

## హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలో క్రీడాకారుల సౌకర్యార్థం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ నిర్వహణలో కోచ్ యూసఫ్ పనితీరు బాగుందని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్ధిక్ కొనియాడారు. బుధవారం సమ్మర్ క్యాంప్ ప్రాంగణంలో హెల్పింగ్ మైండ్స్ సహకారంతో క్రీడాకారులకు మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు పాల్గొనగా విన్నర్స్‌కు మెమెంటోలు, మెడల్స్, వాలీబాల్, రన్నర్స్‌కు మెడల్స్, వాలీబాల్ అబూబకర్ సిద్దిక్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులతో పాటు యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతో అవసరమని దీంతోపాటు యువతలో సృజనాత్మక, నైపుణ్యం వెలికి తీయడానికి సమ్మర్ క్యాంపులో నిర్వహించే క్రీడలు దోహదపడతాయన్నారు. చిన్నారులతోపాటు యువత భవిష్యత్తులో క్రీడలతో అభివృద్ధి చెందుతారనే ఉద్దేశంతో వారిని ఉత్తేజపరచడానికి ఈ మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపులో బాల బాలికల నుండి యువత ఆసక్తి కనపరచడం వెనుక కోచ్ యూసఫ్ చేసిన అలుపెరగని కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు, హెల్పింగ్ మైండ్స్ తంబళ్లపల్లి ఇంచార్జ్ తుపాకుల శివ, సభ్యులు శేషాద్రి, కిరణ్, సిరాజ్, పురుషోత్తం, రెడ్డి, బషీర్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియ నిరంతరాయంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు జరగాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్






రాయచోటి, మేజర్‌న్యూస్ : కౌంటింగ్ ప్రక్రియ నిరంతరాయంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటిలోని సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రమైన సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.... ఈవీఎంలను కౌంటింగ్ హాల్ కు తీసుకువచ్చే దారి, ఏజెంట్లు మరియు సిబ్బంది వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్న బేరి కేడింగ్ లలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది మరియు ఏజెంట్లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ రూములలో ఏర్పాటుచేసిన సీసీటీవీ కెమెరాల వీడియో ఫుటేజ్ పర్యవేక్షణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు త్వరగా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు సమయంలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో డిఆర్ఓ సత్యనారాయణరావు, ఆర్వోలు, ఏఆర్వోలు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



